


నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 25 మే 2024 8 పేజీలు


# గ్రామ పంచాయతీలకు నిధులు లేవు..!






- కష్టాల్లో కార్యదర్శులు
- అప్పులు చేసి పనులు చేస్తున్న కార్యదర్శులు

2 లో

సూర్య కొడిమ్యాల

ఆర్థిక సంఘం నిధులకు మంగళం పడింది, పల్లెలకు ప్రభుత్వం మొండిచెయ్యి చూపుతుంది, దీంతో భారంగా మారినా తాగునీటి నిర్వహణ, సిబ్బంది కి జీతాలు ఇవ్వలేని దుస్థితి ఏర్పడుతుంది. అప్పులు తెచ్చి పనులు చేస్తున్న గ్రామ పంచాయతి కార్యదర్శులు కష్టాల్లో కార్యదర్శులు జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని గ్రామ పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి దయనీయమైన పరిస్తితిగా మారుతుంది.

ప్రైవేట్‌కు ధీటుగా

## పేదలకు వైద్య సేవలు అందించాలి

- వైద్య సేవల్లో నిర్లక్ష్యం తగదు
- అత్యుత్తమ సేవలతోనే గుర్తింపు
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

2 లో





## జోరుగా మట్టి దందా..!

- ప్రభుత్వానికి చెల్లించే రాయల్టీ రూ.వేలల్లో.. వ్యాపారం రూ.లక్షల్లో
- 'మామూలు'గా తీసుకుంటున్న అధికారులు

2 లో

సూర్య-గోదావరిఖని:

రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి సమీపంలో ఉన్న ఆయా గ్రామాల నుండి అక్రమార్కులు రెవెన్యూ, మైనింగ్ అనుమతులు లేకుండానే మట్టి తవ్వకాలు చేస్తున్నారంటూ గత కొంత కాలంగా ఆరోపణలు గుప్పుమంటుండగా తాజాగా అల్లూరు గ్రామ శివారులో మట్టిని వందలాది టిప్పర్ల ద్వారా తరలించడం అందరినీ ఆశ్చర్యానికి, అయోమయానికి గురిచేసింది.



ప్రత్యక్ష పరిశీలనతో

## పథకాలపై సంపూర్ణ అవగాహన

- ఏఎస్ఓ శిక్షణ అధికారులతో కలెక్టర్ అనురాగ్ జయంతి

సూర్య రాజన్న సిరిసిల్ల.

ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికై పథకాల అమలును ప్రత్యక్షంగా పరిశీలించడంతో మంచి పని అనుభవం వస్తుందని కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. సెంట్రల్ సెక్రటేరియట్‌కు (మిగతా 2లో)





## రైస్ మిల్‌ను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

సూర్య - సుల్తానాబాద్

రైస్ మిల్లులకు కేటాయించిన ధాన్యాన్ని వేగవంతంగా దిగుమతి చేసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. శుక్రవారం మండలంలోని సుద్దాల గ్రామంలోని (మిగతా 2లో)

# గ్రామ పంచాయతి లకు నిధులు లేవు..!

**సూర్య, కొడిమ్యాల**

**గ్రామ పంచాయతిలకు నిధులు లేక..**

ప్రభుత్వం పైసా విడుదల చేయక పోవటంతో,గ్రామ పంచాయతి అభివృద్ధి పనులు పడకేసాయి. కనీసం పారిశుధ్య సిబ్బందికి కొన్ని నెలలుగా వేతనాలు ఇవ్వలేని దుస్థితికి గ్రామ పంచాయతిలు చేరాయి.వేతనాలు సరియైన సమయంలో అందక చిన్న ఉద్యోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. సిబ్బందికి జీతాలు ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది అని మా జీతాలతో కుటుంబ పోషణ చేసుకునే మేము అప్పులు తెచ్చి పనులు చేస్తున్నట్లు గ్రామ పంచాయతి కార్యదర్శులు చెబుతున్నారు. గ్రామపంచాయితి పాలక వర్గాల పదవి కాలం ముగిసి ప్రత్యేక అధికారుల పరిపాలన ప్రారంభం అయి దాదాపు గా 50, రోజులు అవుతుంది. ఒక వైపు పాలక వర్గాలు లేక ఇంకోవైపు నిధులు లేక గ్రామ పంచాయతిలు సంక్షోభం లో కొట్టుమి ట్టాడుతున్నాయి. గతంలో ప్రభుత్వం నెలకు 230 కోట్ల చొప్పున గ్రామ పంచాయతి లకు నిధులు విడుదల చేసి తెలంగాణ లోని గ్రామ పంచాయతిలను దేశానికి ఆదర్శంగా తీర్చి దిద్దాలని నూతన పంచాయితి రాజ్ చట్టం తీసుకొచ్చి ప్రతి గ్రామానికి ఒక పంచాయితి కార్యదర్శిని నియమించింది. గత ప్రభుత్వం ప్రతి గ్రామానికి ట్రాక్టర్, రోడ్ల వెంబడి మొక్కలు నాటడం, చెత్తను సేకరించటం, డంపింగ్ యార్డ్ నిర్మాణం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో నిధులను సమానంగా విడుదల చేయటం తొ అనేక గ్రామ పంచాయతి లకు జాతీయ స్తాయి అవార్డులు రావడం జరిగింది. జనరల్ ఫ%శీ%డ్ నిధులను కరెంట్ బిల్లులకు చెల్లించాలని ఒత్తిడి తేవటం తో వాటికే ఆ నిధులు సరిపోతున్నాయి అని గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతి కార్యదర్శులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్య కార్మికులకు వేతనాలు సరియైన సమయంలో ఇవ్వలేక పోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి నిర్వహణ భాధ్యత గ్రామ పంచాయతి లదే అని ప్రభుత్వం చెప్పడం తొ గత 2,3, నెలలు గా వాటి నిర్వహణ ఖర్చుల కోసం తమ జేబులొ నుండి పెట్టాల్సి వస్తుంది అని గ్రామ పంచాయతి కార్యదర్శులు వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయటం లేదు అని తెలిపారు.గ్రామాలలో వస్తున్న సమస్యలు, పరిష్కారం కాకపోతే తమకు మెమోలను జారీ చేస్తున్నారని కానీ నిధుల గురించి మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతి కి ఉన్న ట్రాక్టర్ లొ ప్రతి రోజు డీజిల్ పోయటానికి డబ్బులు లేని దుస్థితి నెలకొన్నదని,గ్రామాలలో చెత్త ఎత్తిపోయటానికి కష్టం అవుతుంది అని వారి ఆవేదనను వెల్లడిస్తూ తమ పరిస్థితి కక్కలేక మింగలేక అన్నట్లు తయారైందని గ్రామ పంచాయతి కార్యదర్శులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఇకనైనా త్వరగా ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని వారు కోరుతున్నారు.

# ప్రైవేట్ కు ధీటుగా పేదలకు వైద్య సేవలు అందించాలి

**సూర్య, హుజురాబాద్**

ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ దవాఖా నల్లో వైద్య అధికారులు, సిబ్బంది సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. శు క్రవారం హుజురాబాద్ పట్టణం లోని ప్రభుత్వ ప్రాంతీయ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సంద ర్భంగా ఆమె ప్రతి వార్డును క్షుణ్ణంగా పరిశీలించడమే కాకు ండా, దాదాపు రెండు గంటల పాటు వైద్య సేవలను పర్యవేక్షించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో డాక్టర్లు, సిబ్బంది మంచిగా సేవలం దిస్తున్నారా... లేదా అని అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ కేంద్రం, ఆపరేషన్ థియేటర్, మం దులు నిల్వ ఉంచే గది, మెటర్నిటీ వార్డు, లేబర్ రూమ్ తో పాటు పలు వార్డులను ఆమె సందర్శి ంచారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతల తోనూ మాట్లాడి, వైద్య సేవలకు సంబంధించి వైద్యాధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాంతీయ ఆరోగ్య కేంద్రంలో రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రైవేట్ దవాఖాన కంటే ప్రభుత్వ దవాఖానల్లో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని పేర్కొన్నారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అత్యుత్తమ సేవలతోనే ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని చెప్పారు. సాధారణ ప్రసవాలు పెరిగేలా కృషి చేయాలని సూచించారు. రోగులకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలందించాలని పేర్కొన్నారు. మందులకు కొర త లేకుండా ఎప్పటికప్పుడు చూసుకోవాలని, ఎమర్జెన్సీ మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంకా అదనంగా వైద్య సిబ్బందిని నియమిం చేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. నిరంతరం విద్యుత్ ఉండేలా చూసుకోవాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పర్య వేక్షణ జరపాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొ న్నారు. దవాఖానకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి నేరుగా తీసుకు రావ చ్చని వైద్యాధికారులకు సూచించారు. వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ల్యాబ్ ను పరిశీలించి రోజుకు ఎంత మందికి పరీక్షలు నిర్వహిస్తున్నారని అడగగా దాదాపు 500 మందికి పరీక్షలు చేస్తున్నామని సిబ్బ ంది సమాధానం ఇచ్చారు. అదే విధంగా ఇంక్యుబేటర్ గదిని సందర్శించి అందులో చికిత్స పొందుతున్న చిన్నారులను పరిశీలించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వైద్య సేవల్లో నిర్లక్ష్యం పనికిరాదని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎల్లవేళలా ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ బి. చందు నాయక్, ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, తహశీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో సునీత, వైద్యులు పి. శ్రీకాంత్ రెడ్డి, వాణిలత, సోమశేఖర్ తదితరులు పాల్గొ న్నారు.

**మొక్కల పెంపకం చేపట్టండి...**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

పాఠశాలలో ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కల పెంపకం చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. శుక్రవారం హుజురాబాద్ మండలం రాజపల్లి లోని ప్రాథ మిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గదుల్లో చేపట్టిన పనులను పర్యవేక్షించారు. ఏం పను లను చేపట్టారని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరా, లైటింగ్, ఫ్యాన్ల ఏర్పాటుతో పాటు టాయిలెట్స్, ఇతర వసతులకు సంబంధించిన పనులు చేపట్టామని వివరించారు. అదే విధంగా సంపు ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాష్ రూముల్లో టైల్స్ వేయిం చాలని సూచించారు. పాఠశాలలో అభి వృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ తహశీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో సునీత పాల్గొన్నారు.

# జోరుగా మట్టి దందా..!

**సూర్య-గోదావరిఖని:**

వివరాల్లోకి వెళితే పెద్దపెల్లి జిల్లాలో ఇటుక బట్టీలు నిర్వహిస్తున్న ఎం.ఎస్.బి బ్రిక్స్ వారికి ఇరిగేషన్ శాఖ అధికారులు ఈనెల 6న అల్లూరు గ్రామ శివారులోని ఊరచెరువు, అదే ప్రాంతంలో సర్వేనెంబర్ 143 ప్రభుత్వ భూమి నుండి ఆర్డి నరీ మట్టిని తవ్వడం, రవాణా చేసేందుకు అను మతినిచ్చారు. మొదట 5000 మెట్రిక్ టన్నుల మట్టిని తీసేందుకు అనుమతినివ్వడం, దీనికి సంబంధించిన రాయల్టీ రూ.85,600 వరకు చెల్లించినట్లు తెలుస్తోంది. ఇక్కడి వరకు బాగానే ఉంది, కానీ సదరు ఎం.ఎస్.బి బ్రిక్స్ వారు మూడునాలుగు జెసిబి లతో ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్విరామంగా టిప్పర్ల ద్వారా మట్టిని తరలించడం చూస్తే, వారు ఇప్పటివరకు ఎన్ని వేల మెట్రిక్ టన్నుల మట్టిని తరలించారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒక చిన్నపాటి మైనింగ్ అక్కడ ఏమైనా ఏర్పాటు చేశారా అనే విధంగా, టిప్పర్లు నిరంతరం మట్టిని తరలించడం చూసిన స్థానికులు చర్చించుకోవడం కనిపించింది. ఒక టిప్పర్ మట్టి రూ.5 వేలు విలువ చేస్తుండగా, ఇక్కడి నుంచి తరలి వెళ్లిన వందలాది టిప్పర్ల మట్టి ఎన్ని లక్షల రూపాయల విలువ చేస్తుందో అంచనా వేయడం కష్టమే. వాస్తవంగా అల్లూరు గ్రామ శివారులోని ఊరచెరువు లో పూడికతీత పనులు చేపట్టాలని గతంలో ఆ గ్రామ ప్రజలు అధికారులకు మొరపెట్టుకున్న విషయం తెలుసుకున్న అక్రమార్కులు ఎలాగైనా ఊర చెరువులో మట్టి వెలికితీతకు అనుమతి తెచ్చుకోవాలని చూసినట్లు తెలుస్తోంది. ఇదే అదనుగా భావించిన అక్రమార్కులు అధికారుల ను మెప్పించుకొని కేవలం 5000 మెట్రిక్ టన్నుల మట్టిని వెలికి తీసేందుకు అనుమతి తీసుకొని వేలాది టన్నుల మట్టిని తరలించారనే ఆరోపణలు స్థానికంగా వెలువడుతున్నాయి. ఇంత జరుగుతున్న అధికారులు మొదట 'మామూలు' గా తీసుకున్న ఆ తర్వాత ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత రావడంతో గురువారం ఆ ప్రాంతాన్ని సందర్శించిన రెవెన్యూ అధికారులు నామమాత్రంగా వాహనాలను అదుపులోకి తీసుకోవడం కనిపించింది. కేవలం అల్లూరు ఊరచెరువు మాత్రమే కాకుండా రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి నిత్యం మట్టిని అక్రమార్కులు తరలిస్తున్నారనే ఆరోపణలు సైతం లేకపోలేదు. ఇటీవల ఇక్కడి జనగామ గ్రామ శివారు నుండి మట్టిని ట్రాక్టర్ల ద్వారా అక్రమ రవాణాకు పాల్పడినప్పటికీ, ఇట్టి విషయంపై సంబంధిత మైనింగ్, రెవెన్యూ అధికారులకు స్థానికులు ఫిర్యాదులు చేసిన స్పందన లేదని పలువురు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమార్కుల భరతం పడతామంటూ ఊక దంపుడు ఉపన్యాసాలు చేసిన ఆ నేతలు, అక్రమార్కులు మట్టిని బుక్కుతుంటుంటే ఎందుకు మౌనంగా ఉంటున్నారనే ప్రశ్నలు వెల్లువెత్తు తున్నాయి. ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే మట్టి, ఇతరత్రా సహజ వనరులను దోపిడి కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ను ప్రజలు కోరుతున్నారు.

# కడుపు నొప్పితో బాలిక మృతి

**సూర్య, వీణవంక**

కడుపునొప్పి భరించలేక ఓ బాలిక గడ్డి మందు తాగి మృతి చెందిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.... వీణవంక మండలం పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన గట్టు సాయి కీర్తన గౌడ్ (17) నేరెళ్ల గ్రామంలోని సిరిసిల్ల జిల్లాలో గల గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తి చేసుకొని ఇంటి వద్దనే ఉంటుంది. బాలిక కు నెలసరి వచ్చినప్పుడు విపరీతమైన కడుపు నొప్పి వస్తుంటుందని, ఆ కడుపు నొప్పి భాధ భరించలేక ఈనెల 17న ఉదయం 11 గంటలకు జీవితం పై విరక్తి చెంది గడ్డి మందు తాగింది. వాంతులు చేసుకుంటుండగా గమనించిన తండ్రి రాజయ్య, బంధువులు చికిత్స నిమిత్తం జమ్మికుంట ఆసుపత్రికి, తర్వాత వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్యము గురించి హన్మకొండ లోని ఓ ఆసుపత్రిలో చేర్పించగా, చికిత్స పొందుతూ ఈనెల 23న చనిపోయింది. మృతురాలి తండ్రి గట్టు రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తిరుపతి తెలిపారు.

# ప్రత్యక్ష పరిశీలనతో పథకాలపై సంపూర్ణ అవగాహన

(మొదటి పేజి తరువాయి)

చెందిన 27 మంది ఏఎస్ఓలు (అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్) శిక్షణలో భాగంగా ఈ నెల 20న జిల్లాకు రాగా, 24 వ తేదీన వారి పర్యటన ముగింపు సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి వారితో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర రక్షణ, పట్టణ గృహ నిర్మాణ, హైవే రహదారుల, కార్మిక, ఉపాధి కల్పన తదితర శాఖలకు ఎంపికైన ఏఎస్ఓలు ఐదు రోజుల్లో గ్రామాల్లో ఏమి పరిశీలించారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలును పరిశీలించడంతో సంపూర్ణ అవగాహన వస్తుందని వివరించారు. విధి నిర్వహణలో ఈ అనుభవం ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. స్థానిక సంస్కృతి, సంప్రదాయాలలో ఇక్కడి పండుగలు, పూజలు, జీవన శైలి శిక్షణకు వచ్చిన వారందరికీ ఒక మధురానుభూతిగా నిలిచిపోతుందని కలెక్టర్ వివరించారు. శిక్షణకు వచ్చిన వారు తంగళ్లపల్లి మండలం రామన్నపల్లి, ముస్తాబాద్ మండలం నామాపూర్, ఎల్లారెడ్డి పేట మండలం బొప్పాపూర్, చందుర్తి మండలం సనుగుల, గంభిరావుపేట మండలం నర్మాలలో గ్రామాల్లో ఉపాధి హామీ పనులు, వైకుంఠ దామాలు, ప్రైమరీ హెల్త్ సెంటర్లు, అంగన్ వాడీలు, ఎగువ మానేరు, వివిధ పంటల సాగు తీరును నేరుగా పరిశీలించారని జడ్పీ సీఈవో ఉమారాణి తెలిపారు. ఇక్కడ రీజినల్ ట్రైనింగ్ మేనేజర్ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్ ను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

(మొదటి పేజి తరువాయి)

వినాయక రైస్ మిల్లులో ధాన్యం దిగుమతి ప్రక్రియను, గోదామును అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు ధాన్యం దిగుమతి వేగవంతంగా పూర్తి చేయాలని, ధాన్యం రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలని, రైతులకు మిల్లుల వద్ద ఎలాంటి కోత విధించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి నాటు సారా అమ్మిన మహిళకు జరిమానా

**సూర్య జగిత్యాల**

జగిత్యాల అర్బన్ మండలంలోని గాంధీనగర్ లో నాటుసారా అమ్ముతూ పట్టుబడిన జూపల్లి రాజవ్వ పై జగిత్యాల ఎక్సైజ్ స్టేషన్ లో కేసు నమోదు చేసి తహసీల్దార్ ముందు ఒక సంవత్సర కాలానికి బైండోవర్ చేశారు. ఆమె బైండోవర్ ని అతిక్రమిస్తు గుడుంబా అమ్మడంతో ఆమెను ఎక్సైజ్ సిబ్బంది జగిత్యాల అర్బన్ తహసీల్దార్ ఎదుట హాజరు పరచడంతో ఆమెకు రూ 50000 జరిమానా విధించారు. అట్టి ఫైన్ ను నిందితురాలు శుక్రవారం చెల్లించింది. జగిత్యాల స్టేషన్ పరిధిలో ఎవరైనా నాటుసారా తయారు చెయ్యడం,కలిగి ఉండటం,అమ్మడం,రవాణా చెయ్యడం, నాటుసారా తయారీకి ముడిసరుకు రవాణా చేసినట్లు ఐతే కఠిన చర్యలు తీసుకుంటామని జగిత్యాల ఎక్సైజ్ సీఐ సర్వేష్ తెలియచేశారు.

# నకిలీ విత్తనాల పట్ల పోలీసుల నజర్

## - రైతుల కోసం పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, హుజురాబాద్**

సీజన్ లో రైతుల అవసరాన్ని, అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని నకిలీ విత్తనాలను అంటగట్టి మోసం చేస్తున్న దళారులపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టింది. నకిలీ విత్తనాల విషయంలో రైతులను అప్రమత్తం చేయడానికి హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ ఆధ్వర్యంలో హుజురాబాద్ డివిజన్ లో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ జీ మాట్లాడుతూ రైతులందరూ కూడా వర్షాకాలం లో పంటలు వేసుకోవడానికి అందరూ దుక్కి దున్ని విత్తనాల కొరకు ఎదురుచూస్తూ ఉంటున్నారని, ప్రస్తుత పరిస్థితుల్లో నకిలీ విత్తనాల బెడద



ఎక్కువగా ఉండటం వల్ల రైతులు మోసపోకుండా మంచి విత్తనాలను కొనుగోలు చేసి మంచి పంటను పొందాలని ఆయన అన్నారు. ప్రస్తుతం మార్కెట్ లో మంచి విత్తనాలతో పాటు నకిలీ విత్తనాల బెడద ఎక్కువగా ఉన్నందున రైతులు మోసపోకుండా నాణ్యమైన పత్తి విత్తనాలను, వరి విత్తనాలను ఎంచుకోవాలని అన్నారు. రైతులు మార్కెట్ లో విత్తనాలను ఖరీదు చేసేటప్పుడు ఖచ్చితంగా బిల్లు తీసుకోవాలని, ఎక్కడైనా తక్కువ ధరకు వస్తున్నాయని ఆశపడి నకిలీ విత్తనాలను తీసుకుంటే ఆ తర్వాత భారీగా నష్టపోతారని అన్నారు. ఎవరైనా, ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఇవ్వాలని చూసిన మీ దృష్టికి వచ్చిన వెంటనే పోలీస్ స్టేషన్ లో కానీ సంబంధిత పోలీసు అధికారులకు కానీ లేదా వ్యవసాయ అధికారులకు కానీ సమాచారం ఇవ్వాలని అన్నారు. రైతుల కోసం పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సర్కిల్ లోని పలువురు సిఐలు పాల్గొన్నారు.

## యూనిఫామ్ కుట్టు కేంద్రాల పర్యవేక్షణ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టు కేంద్రాలను శుక్రవారం మెప్మా సంచాలకురాలు స్వరూప రాణి సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం తయారు చేయాలని అన్నారు. నాణ్యతగా ఉండి మన్నికగా, సౌకర్యవంతంగా ఉండేలా ప్రభుత్వం ఇచ్చిన డిజైన్ లో మాత్రమే కుట్టాలని అన్నారు. అనంతరం పురపాలక సంఘం హుజురాబాద్ కార్యాలయంలో పట్టణ ఆర్పీలతో సమావేశమై మెప్మా కార్యకలపాలపై సమీక్ష నిర్వహించారు. పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య, మున్సిపల్ మేనేజర్ రామ్ మోహన్ రాయ్, ఏఈ సాంబరాజు, మెప్మా డిఎంసి శ్రీవాణి, ఏడిఎంసి మానస, సిఎల్ ఆర్పీ రమాదేవి, స్వరూప, టిఎల్ఎఫ్ ఆర్పీ అనూష, ఆర్పీ లు పాల్గొన్నారు.

## హనుమాన్ భక్తులకు అన్నదానం నిర్వహించిన సాయినాథ్ కుటుంబం

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రం లోని భీరన్న గుడిలో పాడి సాయినాథ్ రెడ్డి శైలజా రెడ్డి కుమారుడు, కోడలు, మనవరాలు పాడి కార్తీక్ రెడ్డి, సంతోషి రెడ్డి, ఆదిత్య రెడ్డి హనుమాన్ భక్తులకు మహా అన్నదానం శుక్రవారం నిర్వహించారు. వీరి కుటుంబానికి హనుమాన్ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని హనుమాన్ భక్తులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ భాను చందర్, నీల శ్రీకాంత్, భోగం అనిల్, హనుమాన్ భక్తులు ముష్క శ్రీనివాస్, మల్లెత్తుల సదయ్య, ముద్దెర శ్రీనివాస్, పుట్ట మహేష్, చిన్నాల శ్రీకాంత్, మర్రి రణధీర్, గంట కుమార్, తాళ్లపెల్లి తిరుపతి, ముష్క రంజీత్, బొమ్మ శంకర్, కొలుపుల మహేష్, చీర నరేష్, కిరణ్, సాయి, వంశీ దీక్షిత్, సాత్విక్, సాయి, అజయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీనీ ఆకస్మిక తనిఖీ చేసిన పంచాయతీ అధికారి

**సూర్య చిగురు మామిడి**



పంచాయతీ అధికారి కరీంనగర్ ఎ రవీందర్ చిగురుమామిడి గ్రామ పంచాయ తీ ఆస్తుల తనిఖీ లో భాగముగా గ్రామపంచాయతీ నర్సరీ, పల్లె ప్రకృతి వనము, సగ్రిగేషన్ షెడ్, తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం, వైకుంఠధామము తదితర ఆస్తుల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణను పంచాయితీ అధికారి ఎ.రవీందర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. చిగురుమామిడి తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం ఆవరణలో విద్యుత్తు లైటింగ్ అరేంజ్మెంట్, బయో ఫెన్సింగ్ చేయించి ఇంకా మెరుగుపరచాలని పంచాయతీ కార్యదర్శిని జిల్లా పంచాయతీ అధికారి ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి వెంట మండల పంచాయతీ అధికారి పార్నంది శ్రావణ్ కుమార్ మరియు పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రణవ్ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ నాయకులు

**సూర్య జమ్మికుంట**



నిజమైన నాయకులకు పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ గుర్తింపు ఇవ్వడం లేదని పలువురు కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు జమ్మికుంటలో ఓ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో జమ్మికుంట పట్టణంలో పాటు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకంలు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతున్న వారికి ప్రణవ్ బాబు గుర్తింపు ఇవ్వడం లేదని ఒక్కరిద్దరి మాటలను నమ్ముతూ ఇటీవల కాంగ్రెస్ కమిటీలను రద్దు చేశాడని విమర్శించారు ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి బల్మూరి వెంకట్ ఓడిపోయిన కూడా రెండు సంవత్సరాలు నియోజకవర్గంలో ఇంటింటికి తిరిగి ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకొని కాంగ్రెస్ కార్యకర్తలకు మనోధైర్యం నింపి కాంగ్రెస్ పార్టీని బ్రతికించాడు అని తెలిపారు ఎలాంటి రాజకీయ అనుభవం లేని ప్రణవ్ బాబు కార్యకర్తల విలువను గుర్తించకుండా ప్రవర్తిస్తున్నాడని కొందరి చెప్పుడు మాటలు విని ఇటీవల సీఎం సభ కు డయాస్ పాసులు ఇవ్వకుండా అనేకమందిని సీనియర్ నాయకులను అవమానపరచాడని ఆరోపించారు పార్లమెంటు ఎన్నికల్లో కొత్తగా పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యమిస్తూ పాత కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను ఉపయోగించుకోలేదని విమర్శించారు ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు గతంలో ఉన్న కాంగ్రెస్ కమిటీలను రద్దు చేసే అధికారం ప్రణవ్ కు లేదని అవి అన్ని యధావిధిగా కొనసాగుతాయని స్పష్టం చేశారు ఈ సమావేశంలో తుమ్మేటి సమ్మిరెడ్డి కసుబోజుల వెంకన్న ఎండి సలీం వల్లాల శ్రీనివాస్ వాసాల రామస్వామి ఎండి ఇమ్రాన్ సలీం పాషా తదితరులు పాల్గొన్నారు

## విత్తన విక్రయాలపై మార్గదర్శకాలను సూచించిన ఏవో

**సూర్య ఇల్లందకుంట**



విత్తన విక్రయాలపై మండలంలో గల ఫెర్టిలైజర్ షాప్ యజమాను లకు శుక్రవారం వ్యవసాయ అధికారి గుర్రం రజిత ఇల్లందకుంట రైతు వేదికలో పలు మార్గదర్శకాలను సూచించారు. వానాకాలం సాగు లో భాగంగా విత్తన విక్రయాలకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్ ను మెయింటైన్ చేయాలని, కొనుగోలు చేసిన రైతులకు రసీదును అందించాలని అదే విధంగా విత్తనాలకు సంబంధించిన సమాచారాన్ని స్టాక్ బోర్డు లో పొందుపరచాలని, విక్రయాలకు సంబంధించిన సమాచారాన్ని రైతు వివరాలతో సహా ఏరోజు కారోజు అప్డేట్ చేయాలని సూచించారు. అప్డేట్ చేసిన స్టాప్ రిజిస్టర్ను ఏరోజుకారోజు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు తనిఖీలు చేస్తారని అన్నారు. లూజు విత్తనాలను అమ్మ రాదని, ధృవీకరించిన విత్తనాలను సూచించిన రేట్లకు మాత్రమే రైతులకు అమ్మాలని అన్నారు. అనంతరం మండలంలోని ఇల్లందకుంట, సిరిసేడు, సీతంపేట గ్రామాలలో గల ఫెర్టిలైజర్ షాపులను సిబ్బందితో తనిఖీలు చేసి స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించి తగు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో రజిత తో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు తిరుపతి సంపత్ రాకేష్ మమత, ఏఎస్ఐ రవి, కానిస్టేబుల్స్, ఫెర్టిలైజర్ యజమానులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జోన్ పరిధిలోని రీజనల్ మేనేజర్లతో కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమీక్షా

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జోన్ పరిధి లోని అన్ని రీజియన్ల ( కరీంనగర్, ఆదిలాబాద్,నిజామాబాద్, వరంగల్ మరియు ఖమ్మం) రీజనల్ మేనేజర్లు, డిప్యూటీ రీజనల్ మేనేజర్లు, డిపో మేనేజర్లతో సమీక్షా సమావేశము కరీంనగర్ బస్ స్టేషన్ ఆవరణలోని సమావేశ మందిరములో నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ మానేజర్ సి. వినోద్ కుమార్ రీజియన్లు, డిపోల పనితీరునుసమీక్షించారు. రీజియన్ల లాభనష్టాలు మహాలక్ష్మి పథకము తరువాత పెరిగిన ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా ప్రయాణీకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగినన్ని బస్సులను అందుబాటులో వుంచాలని, బస్సులకు ఏవైనామరమ్మత్తులు అవసరమైతే వెంటనే అట్టి మరమ్మత్తులు చేసి మంచి కండీషన్గల బస్సులను డ్రైవర్లకు అందించాలని సూచించారు. ప్రతి ఒక్క ట్రిప్పులోఅదనంగా ముగ్గురు లేదా నలుగురు ప్రయాణీకులను అదనంగా జారవేసి సంస్థ ఆదాయం ఎంపొందించుటకు సిబ్బందిని ప్రేరేపించాలని సూచించారు.ఈ సమీక్షా సమావేశానికి రీజనల్ మేనేజర్లు సోలమన్, ఆదిలాబాద్, వెంకన్న, ఖమ్మం, శ్రీలత, వరంగల్, జానీరెడ్డి, నిజామాబాద్, ఎన్. సుచరిత, కరీంనగర్, డిప్యూటీ రీజనల్ మేనేజర్లు, కె. సత్యనారాయణ, ఎస్. భూపతిరెడ్డి, కరీంనగర్ రీజియన్, భానూకిరణ్, మాధవరావు, వరంగల్ రీజియన్, సరస్వతి, నిజామాబాద్ రీజియన్, పవిత్ర, ఖమ్మం రీజియన్, ప్రణీత్, ప్రవీణ్, ఆదిలాబాద్ రీజియన్ సుగుణాకర్, వర్క్స్ మేనేజర్, కరీంనగర్ జోన్, స్వప్న కుమారి,డిప్యూటీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, కరీంనగర్ జోన్, డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్ విలాస్ రెడ్డి, అన్ని డిపోల మేనేజర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యదర్శి కె. యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు.

## జాతర మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**సూర్య, చొప్పదండి**



మండలంలోని చాకుంట గ్రామంలో జరుగుతున్న వేంకటేశ్వరస్వామి జాతర మహోత్సవాల్లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాంగ్రెస్ శ్రేణులతో కలసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు .కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శాలపల్లిని ప్రత్యేక గ్రామపంచాయతీగా చేయాలని వినతి

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం శాలపల్లిని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబుకు శుక్రవారం అఖిలపక్ష నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2011 జనాభా నిష్పత్తి ప్రకారం శాలపల్లికి 6.64 ఓటర్లు గలరనీ, ఉమ్మడి చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధిలో అలాగే శాలపల్లి - ఇందిరా నగర్ గ్రామపంచాయతీలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నామని, రాజకీయాలకతీతంగా ప్రజలంతా ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటు కోసం సమిష్టి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని ప్రణవ్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు వేల్పుల విజయ్ కుమార్, అరుకుటి విష్ణు, బాబాజీ, నాగరాజు, జడల అశోక్, కంది నర్సింహా రెడ్డి, జడల సుధాకర్, కొక్కుల రాజేశం, గద్దల శ్రీనివాస్, వేల్పుల కుమార్, చిన్నక్క, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలపై రైతులకు అవగాహన..

**సూర్య చిగురు మామిడి**

సైదాపూర్ మండలంలోని రామచంద్రాపూర్ గ్రామ రైతులకు డబ్ల్యూ. డబ్ల్యూ. ఎఫ్ నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారి బి. సి. ఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో రైతులకు భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు. సమన్వయ కర్త బి మమత మాట్లాడుతూ రైతులు ఈ వేసవిలో తప్పకుండ భూసార (మట్టి )పరీక్షలు చేయించుకోవాలని, వాటిలో వచ్చిన ఫలితాల ఆధారంగా ఎరువులు వేసుకోవాలని, దీని వల్ల ఎరువుల వినియోగం అవసరం ఉన్నంత వరకే వాడడం వల్ల రైతులకు పెట్టుబడి తగ్గి నేల కాలుష్యం తగ్గుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సిబ్బంది రజిత సోనీ, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమాలు పూర్తి చేయాలి

**సూర్య జగిత్యాల**



గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న వివిధ పనులకు సంబంధించిన నిర్దేశించిన గడువు లోగా మంచి నాణ్యతతో పూర్తి చేయించాలని జిల్లా సెర్ప్ ఎపిడి చరణ్ దాస్ అన్నారు. శుక్రవారం జగిత్యాల మండల సమాఖ్య కార్యాలయంలో జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల మహిళ సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ఐక్య సంఘ అధ్యక్షురాలు ఆ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు కమిటీ అధ్యక్షురాలు గా అన్నారని,వారి ఆధ్వర్యంలో పాఠశాల లో అన్ని కార్యక్రమాలు ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు ఆధ్వర్యంలో నాణ్యతతో పూర్తి చేయించాలన్నారు. అలాగే గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డ్రస్ లు కుట్టి గడువులోగా అందివ్వాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ లింకేజీ నూతన టార్గెట్ ఇవ్వడం జరిగిందని రూరల్ మండలం 890 సంఘాలకు 55 11 కోట్లు, అర్బన్ మండలం 169 సంఘాలకు 9.92 కోట్ల లింకేజీ టార్గెట్ కేటాయించడం జరిగిందని, ఎప్పటికప్పుడు అర్హత గల సంఘాలకు రుణాలు అందేలా చూడాలని అన్నారు.రూరల్ ఎంపిడివో రమ దేవి,అర్బన్ ఎంపిడివో విజయ లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళ సంఘాల సభ్యులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని అందుకోసం మహిళ సంఘాల సభ్యులు గ్రామాల్లో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని,ఉపాది హామీ లో లేబర్ మోబిలైజేషన్ చేయాలని,పారిశుద్ధ్య కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు.జిల్లా సెర్ప్ డిపీఎం లు విజయలక్ష్మి, మాణికె రెడ్డి,వెంకటేశం,మండల ఎపియం వి.గంగాధర్,సి.సి.లు రవీందర్, సాగర్,మరియా, గంగారాం, రూరల్ అధ్యక్షురాలు య%శీ%. సత్తవ్వ, అర్బన్ అధ్యక్షురాలు డి.గంగభావని, అన్ని గ్రామాల వి.ఓ.అధ్యక్షురాళ్లు, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.



## బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి నాటు సారా అమ్మిన మహిళకు జరిమానా

**సూర్య జగిత్యాల**

జగిత్యాల అర్బన్ మండలంలోని గాంధీనగర్ లో నాటుసారా అమ్ముతూ పట్టుబడిన జూపల్లి రాజవ్వ పై జగిత్యాల ఎక్సైజ్ స్టేషన్ లో కేసు నమోదు చేసి తహసీల్దార్ ముందు ఒక సంవత్సర కాలానికి బైండోవర్ చేశారు. ఆమె బైండోవర్ ని అతిక్రమిస్తు గుడుంబా అమ్మడంతో ఆమెను ఎక్సైజ్ సిబ్బంది జగిత్యాల అర్బన్ తహసీల్దార్ ఎదుట హాజరు పరచడంతో ఆమెకు రూ 50000 జరిమానా విధించారు. అట్టి ఫైన్ ను నిందితురాలు శుక్రవారం చెల్లించింది. జగిత్యాల స్టేషన్ పరిధిలో ఎవరైనా నాటుసారా తయారు చెయ్యడం,కలిగి ఉండటం,అమ్మడం,రవాణా చెయ్యడం, నాటుసారా తయారీకి ముడిసరుకు రవాణా చేసినట్లు ఐతే కఠిన చర్యలు తీసుకుంటామని జగిత్యాల ఎక్సైజ్ సీఐ సర్వేష్ తెలియచేశారు.



## ప్రతి బాలికను చదివించాలి

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా మహిళా సాధికారత బృందం వారు జగిత్యాల రూరల్ మండలం హన్మాజీపేట్ గ్రామంలో ఉన్న మహిళలకి బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి బాలికను చదివించాలని విద్యతోనే మహిళ సాధికారత సాధ్యమని పేర్కొన్నారు. మహిళల పట్ల జరుగుతున్న హింసలకి వాటి నిరోధానికి మహిళలు శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవ్వడానికి కృషి చేయాలన్నారు గురించి, సఖి 181, 1098 చైల్డ్ హెల్ప్ లైన్, తదితర టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి అవగాహన కల్పించారు. మహిళా శిశు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంట్లో తల్లిదండ్రులను బాగా చూసుకోకపోయినా 14567 నెంబర్ కి ఫోన్ చేయాలని, వికలాంగుల కి ,పింఛన్ సదరం సర్టిఫికెట్ కోసం ట్రై సైకిల్ కోసం దరఖాస్తు చేయాలన్న, టోల్ ఫ్రీ నెంబర్లకి ఫోను చేయాలని సూచించారు, అనంతరం బేటి బచావో బేటి పడావో పథకం గురించి, సుకన్య సమృద్ధి యోజన బాల్యవివాహాల వల్ల వచ్చే అనర్థాల గురించి,వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, ఏ పీ ఓ గంగ లక్ష్మణ్, ఫీల్డ్ ఆఫీసర్ రేవతి మహిళా సాధికారత కేంద్రం ,జెండర్ స్పెషలిస్ట్ గౌతమి, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ హిమాశ్రీ మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రామ గౌడ్

**సూర్య మెట్‌పల్లి:-**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ కు కాంగ్రెస్ నాయకులు పూదరి రాము గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మహేష్ గౌడ్ జన్మదిన సందర్భంగా హైదరాబాదులోని ఆయన నివాసంలో గౌడ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోట రవి గౌడ్ తో కలిసి ఎమ్మెల్సీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం పంపిణీ

**సూర్య- కోరుట్ల**

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేటి వరకు వరుసగా 100 వ రోజు లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320%+% ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ ఉచిత అన్న ప్రసాద కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం లయన్ ఎలిమిల్ల ఉషా కిరణ్ మరియు లయన్ రజిని దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 200 మందికి పైగా అవసరార్థులకు అన్న ప్రసాద పంపిణీ చేయడము జరిగినది. అలాగే ఉదయం ఉచిత అల్పాహారం పంపిణీ కొరకు కీర్తిశేషులు వనపర్తి రాజయ్య,కోరుట్ల గారి వర్ధంతి సందర్భంగా వారి కుమారులు వనపర్తి లింగయ్య, ఆంజనేయులు, చంద్ర మోహన్ లు ఆర్థిక సహకారం అందించారు. ఇట్టి కార్యక్రమంలో సుమారు 140 మందికి ఉచితంగా అల్పాహారం అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ ఎలిమిల్ల ఉషా కిరణ్ - రజిని వారి కుటుంబ సభ్యులు మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కార్యదర్శి కుందారపు మహేందర్, కోశాధికారి కొండబత్తిని కృష్ణ ప్రసాద్, రీజినల్ చైర్మన్ శివ శ్రీనివాస్, జోన్ చైర్మన్ అల్లాడి శోభ, మరియు సభ్యులు ఆడెపు మధు, అల్లాడి ప్రవీణ్, పోతాని ప్రవీణ్, మంచాల జగన్, గుంటుక సురేష్ బాబు, ధనుంజయ్, జీవన్ రెడ్డి, రామ్ నారాయణ, గుణాకర్ రెడ్డి, నాగభూషణం, వెంకట రాములు, విద్యాసాగర్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మల్యాల ఎంపీపీగా ఆగంతం రవళి

**సూర్య మల్యాల**

మల్యాల ఎంపీపీ మిట్టపల్లి విమలపై అవిశ్వాస తీర్మానం గత కొద్ది రోజుల క్రితం ప్రవేశపెట్టగా 14 మంది ఎంపిటిసి లు గాను 8 మంది ఎంపీటీసీలురవళి కు మద్దతుతెలుపగా శుక్రవారం మల్యాల మండల పరిషత్ కార్యాలయంలో ఆర్డీవో ఆధ్వర్యంలో ఎంపీపీ ఎన్నిక నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ కు చెందిన ఆగంతం రవళి నామినేషన్ దరఖాస్తు చేశారు మండలంలోని 14 మంది ఎంపీటీసీలు గాను ఎనిమిది మంది ఎంపీటీసీలు మద్దతు ఉందని ఆగంతం రవళి ఆర్డీవోకు పత్రాలను అందజేశారు మరో నామినేషన్ దరఖాస్తు రాకపోవడంతో రవళి ఏకగ్రీవంగాఎన్నికైనట్లు ఆర్డిఓ ప్రకటించారు నూతనంగా ఎన్నిక అయిన రవళి బాధ్యతలు స్వీకరించారు కాగా స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రవళి ను అభినందించారు.






## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**సూర్య -కోరుట్ల**

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ వైద్యులకు సూచించారు. శుక్రవారం పట్టణంలోని ఏరియా ఆసుపత్రి ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రిలోవార్డులను పరిశీలించి రోగుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వైద్యులు, వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలన్నారు. అలాగే వైద్య లు,వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.

## టీ- 20జట్టుకు ఎంపిక అయిన గడ్డం నితిన్ రెడ్డి

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన గడ్డం కవిత చంద్రమోహన్ రెడ్డి దంపతుల కుమారుడు అయిన గడ్డం నితిన్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా టీ-20 క్రికెట్ జట్టుకు ఎంపిక అయ్యారు. హైదారాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీఏ) ఆధ్వర్యం లో ఈ నెల 24, నుండి ప్రారంభం అయ్యే టీ20 ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు ఎంపిక పోటీలకు క్రీడాకారుల నుండి విశేష స్పందన లభించింది.కరీంనగర్ లోని సెయింట్ ఆల్ఫోర్స్ క్రీడామైదానం లో గురువారం నిర్వహించిన పోటీల్లో కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన గడ్డం నితిన్ రెడ్డి ఆల్ రౌండర్ గా ఎంపిక అయ్యారు. ప్రస్తుతం నితిన్ రెడ్డి హైదారాబాద్ లోని అనురాగ్ యూనివర్శిటీ లో బిటెక్ మూడవ సంవత్సరం కోర్సును విద్యనభ్యసిస్తున్నారు. గతంలో యూనివర్శిటీ జట్టు కు కెప్టెన్ గా వ్యవహరించాడు అనేక సందర్భాలలో తన ప్రతిభ ను కనబరిచాడు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా టీ-20 జట్టు కు ఎంపిక అయిన గడ్డం నితిన్ రెడ్డి ని పలువురు అభినందించారు. భవిష్యత్తు లో రాష్ట్ర స్థాయి లో దేశ స్తాయి క్రికెట్ టీం లో ప్రాతినిత్యం వహించి తన ప్రతిభ ను చాటుకోవాలని పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందించారు.

సూర్య దినపత్రిక
www.suryaa.com
పెద్దపల్లి
శనివారం 25 మే 2024


# సాదా సీదాగా.. మండల సర్వసభ్య సమావేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపిపి రాచకొండ లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యుత్, వైద్య, ఆరోగ్య, మిషన్ భగీరథ, విద్యా, సమగ్ర స్త్రీ, శిశు సంక్షేమం, పశు పోషణ, ఆర్. టి.సి, పౌర సరఫరాలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, సెర్ప్ కార్యక్రమాలు, గ్రామీణాభివృద్ధి శాఖలకు సంబంధించిన అంశాల పై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఇంకా పలు శాఖలకు సంబంధించిన అధికారులు గైర్హాజరు కావడం వల్ల ఆయా శాఖలకు సంబంధించిన అంశాలపై సమీక్ష జరగలేదు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలను సభ్యులు సభలో ప్రస్తావించి వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే ఇటీవల ప్రధాన చర్చాంశనీయంగా మారిన చెరువులో మట్టి తవ్వకాలు, ఇటుక బట్టీలకు తరలింపు వ్యవహారం పై వైస్ ఎంపీపీ



ఉప్పరి శ్రీనివాస్ యాదవ్ ప్రస్తావించారు. నిర్దిష్ట సమయ పాలనను, నిబంధనలు పాటించకుండా మట్టి తరలింపులు జరిగాయని అనుమతికి మించి మట్టి తరలిస్తే విచారణ జరిపి అందుకు సంబంధించి జరిమానా వేయాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ ఆరిపోద్దీన్ మాట్లాడుతూ.. మట్టి తవ్వకాలకు సంబంధించి ఇరిగేషన్ శాఖ నుంచి ఓ బ్రిక్స్ కంపెనీ అనుమతి తీసుకుందన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అక్రమ మట్టి రవాణా జరగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రెవెన్యూ అధికారులు రహదారులపై తనిఖీలు చేపడుతున్నారని వెల్లడించారు. ఇది ఇలా ఉండగా పి. ఏ. సీ. ఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు మాట్లాడుతూ.. రైతులు తమ పంట భూములను సారవంతం చేసుకోవడం కోసం, చెరువులోని మట్టిని పంట భూముల్లో పోసుకోవడం కోసం అనుమతులు ఇవ్వాలని తహసీల్దార్ ను కోరారు. ఈ నేపథ్యంలో మనుష్యులతో మట్టి తరలించేందుకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని, మిషన్ వినియోగించడం పై కలెక్టర్ అనుమతి తప్పనిసరిగా ఉండాలని సూచించారు. మండల ప్రజా పరిషత్ పాలక వర్గం పదవి కాలం ముగిసే సమయంలో జరిగిన దాదాపు చివరి సమావేశం సాధాసీదాగా జరిగింది. ఈ మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి రాచకొండ లక్ష్మి, పి. ఏ. సి. ఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, ఇంచార్జి ఎంపీడీవో శేషయ్య సూరి, తహసీల్దార్ ఆరిపోద్దీన్, వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, ఎంపీటీసీ సభ్యులు కోలేటి చంద్రశేఖర్, శేవ్వా శంకరయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కమనీయం రమణీయం శివపార్వతుల కళ్యాణం

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిళ్ళ గ్రామంలోని సోమమూర్తి అన్నమయ్య శివ పంచాయతన ఆలయంలో శుక్రవారం శివపార్వ తుల కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు కమనీయం రమణీయంగా అంగరంగ వైభవంగా కన్నుల పండుగ నిర్వహించారు. ఉదయం బిల్వార్చన పంచామృతాలతో అభిషేకాలు, మామిడిపళ్ళ రసాలతో అభిషేకాలు, అర్చన లు నిర్వహించారు. అర్చక పూజారులు సాంబయ్య వేదమంత్రాలు కళ్యాణ ఘట్టం కన్నుల పండుగగా జరిగింది. వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు స్వామి వార్లకు సారె చీర సమర్పించి, ఒడి బియ్యం పోశారు. మహిళలు మంగళహారతులు పాడారు. భజనలు కీర్తనలతో రాత్రి స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు. అర్చక స్వామివారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రావి సదానందం దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ శుక్రవారం ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకరరావు కి వినతి పత్రం అందచేశారు. సింగరేణి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై చర్చించారు. ఓపెన్ కాస్ట్ కార్మికుల సమస్యల పైన, సివిల్, సివిక్ వివిధ విభాగాల కార్మికుల కు ఎన్నో ఏళ్లుగా పెరగకుండా ఉన్న జీతాలను పెంచాలని, ఓసీపీ–1 బెల్ట్ సెక్షన్ లో పని చేస్తున్నటువంటి కాంట్రాక్టు కార్మికులకు రావాల్సిన హక్కులు, యూనిఫాం, డస్ట్ అలవెన్స్ కాంట్రాక్టర్ ద్వారా ఇప్పించాలని కోరారు. జీఎం వెంటనే స్పందించి అధికారులకు ఫోన్ చేసి ఇప్పించాలని, లేని యెడల కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్జీ–2 వైస్ ప్రెసిడెంట్ కమటం సందీప్, గణేష్, నవీన్, సదయ్య, స్వామి, రాజేందర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టడం హర్షనీయం

**సూర్య, చిగురుమామిడి**



జనగామ జిల్లాను సర్వాయి పాపన్న జిల్లాగా పేరు పెట్టడం హర్షించదగ్గ విషయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ్పీ ఫ్లోర్ లీడర్ రవీందర్ అన్నారు. మండలంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నగారిన అనన్య సామాన్యమైన తెగువకు చెందిన మారుపేరుగా ధైర్య సాహసాలతో గోల్కొండ ఖిల్లా ను స్వాధీనం చేసుకొని పరిపాలించిన మహా గణనీయుడుగా గుర్తింపు పొందాడు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనగామ జిల్లాను సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా ప్రకటించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం నాయకులు హర్షం వెలిబుచ్చారు. రాష్ట్ర చరిత్రలోనే మొట్ట మొదటి బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్నకు గుర్తుగా రాష్ట్ర కెబినెట్ ఆమోదం తెలుపడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ లతో పాటు కేబినెట్ కు ధన్యవాదములు తెలిపారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘము మండల అధ్యక్షులు శ్రీ రామోజు రాజ్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘము నాయకులు తాళ్లపెల్లి తిరుపతి, బీసీ సంఘము యువత విభాగం ప్రధాన కార్యదర్శి గట్టు ప్రశాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పూజారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఈవో కు వినతిపత్రం

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో కొలువై ఉన్న మోహిని కుంట మల్లన్న స్వామి ఆలయానికి ప్రతి సంవత్సరము రాజన్న సిరిసిల్ల జిల్లా నలుమూలల నుండే కాకుండా మహారాష్ట్ర నుండి అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకొని అనేక విధాలుగా స్వామివారికి మొక్కుబడిగా కానుకలు సమర్పించుకుంటారని ఆలయానికి వచ్చే ఆదాయాన్ని అవకతవకలకు పాల్పడుతూ ఆదాయాన్ని తన సొంత ఖర్చులకు వాడుకొని ఆలయ పూజారి ఆలయ అభివృద్ధికి అడ్డుగా మారాడని స్వామివారికి సమర్పించిన కానుకలలో భాగంగా గత రెండు నెలల క్రితం వేములవాడకు చెందిన ఓ భక్తుడు ఆవు లాగును స్వామివారికి బహుకరించగా దానిని కటిక వారికి అమ్ముకున్నారని పూజారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం రోజున ఆలయ కమిటీ సభ్యులు వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో రామకృష్ణను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంగాధర్ సభ్యులు చింతకుంట సాగర్ చింతకుంట గంగాధర్ శ్రీనివాస్ మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

**సమరయోధుల కుటుంబాల సమస్యలు పరిష్కరించాలని**

## జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వ ఆదేశం

**– వెల్లడించిన బాలసాని వెంకటేశం**

**సూర్య, పెద్దపల్లి రూరల్**

స్వాతంత్ర్య సమరయోధులు , వారి కుటుంబాలకు సంబంధించి అపరిష్కృతంగా వున్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను ఆదేశించిందని తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బాలసాని వెంకటేశం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధులు వారి కుటుంబాలు గత కొంత కాలంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలను కొద్ది రోజుల క్రితం లేఖ ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే రెవిన్యూ చీఫ్ సెక్రటరీకి తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. దీంతో స్వాతంత్ర్య సమరయోధుల వ్యవసాయ భూములకు సంబంధించిన ఎన్ ఓ సీలు, ఇంటిస్థలాల కేటాయింపు అంశాలతో పాటు నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కేంద్రాలలో ఫ్రీడం ఫైటర్స్ భవనాల నిర్మాణం తదితర అంశాలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ అడిషనల్ సెక్రటరీ టి. శేఖర్ 33 జిల్లాల కలెక్టర్ లకు జారిచేసిన ఆదేశాల కాపీ ప్రతులను బాలసాని వెంకటేశం మీడియాకు విడుదల చేశారు. సమరయోధుల కుటుంబాలకు తగిన గుర్తింపును ఇచ్చి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు లకు స్వాతంత్ర్య సమరయోధుల వారసుల పక్షాన బాలసాని వెంకటేశం ధన్యవాదాలు తెలిపారు.

## కార్మికులకు తలపాగాలు పంపిణీ

**సూర్య-పెద్దపల్లి టౌన్**



భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం జిల్లా అధ్యక్షులు చిలువే రు స్వామి శుక్రవారం పెద్దపల్లి పట్టణంలో ఎండలో పనిచేస్తున్న 30 మంది కార్మికులకు తమ సొంత ఖర్చులతో తలపాగాలు ( టవల్స్) అందించారు. ఎండలు ఎక్కువగా కొడుతున్న కారణంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి సతీష్, కుక్క మల్లేష్, క్యాదాసి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన సదస్సు

**– వ్యవసాయ మండల అధికారి చిందం శ్రీకాంత్**

**సూర్య, ముత్తారం**



విత్తనాల ఎంపికపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించిన వ్యవసాయ మండల అధికారి చిందం శ్రీకాంత్. ముత్తారం మండలంలోని శుక్రవారం పేట గ్రామంలో వానకాలం ప్రారంభంలో విత్తనాలు విత్తుకునే సమయంలో ఎలాంటి విత్తనాలను కొనుగోలు చేయాలో తెలుపు తూ విత్తనాలనుకొన్న బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. బిల్లును, లార్ నంబర్ను భద్రపరచుకోవాలని, గడువు తేదీని చూసుకొని కొనుగోలు చేయాలని పంట పూర్తయ్యే వరకు బిల్లును భద్రపరుచు కోవాలని రైతులకు సూచించారు. నేల భూసారం పెరగడానికి జీలుగు పచ్చ రొట్ట విత్తనాలను తప్పనిసరిగా చల్లుకోవాలని, పెరిగిన తర్వాత నేలలో కలియ దున్నడం వలన నేల సారవంతమై మంచి పంట వస్తుందని తెలిపారు. వరి కోత తర్వాత కొయ్యకాలును, వరిగడ్డిని కాల్చకుండా పొలానికి నీరు పారించి సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ఎకరాకు మూడు బస్తాల చొప్పున చల్లడం వలన కొయ్యకాలు మురిగి నేల సారవంతమవుతుందని తద్వారా అధిక దిగుబడి కలుగుతుందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ హారిక, రైతులు పాల్గొన్నారు.

# బైక్ దొంగ అరెస్ట్

## - మూడు బైక్ లు రికవరీలి - కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ జె సరిలాల్


**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ బైపాస్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఆదిలాబాద్ జిల్లా నేరేడుగొండ గ్రామానికి చెందిన ప్రస్తుతం వేములవాడ లో ఉంటున్న భూక్యా కృష్ణ రాథోడ్ అనుమానాస్పదంగా వ్యవహరించాడని, తన వద్ద వున్న బైక్ పత్రాలు అడగగా పొంతనలేని సమాధానం చెప్పాడని, అతన్ని అదుపులోకి తీసుకుని విచారణలో అతడు బైక్ దొంగతనాలు చేస్తూ వాటిని వేరోచోట అమ్ముతూ వచ్చిన డబ్బుతో జల్సాలకు ఖర్చు చేస్తాడని తేలింది. నిందితుడిపైన 379 ఐపీసీ సెక్షన్ కింద పలు కేసులు నమోదు చేసి కోర్ట్ లో హాజరు పరచగా గౌరవ మేజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించగా కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు జైలుకు తరలించారు. నిందితుడిని పట్టుకొనుటలో కృషి చేసిన కరీంనగర్ వన్ టౌన్ ఎస్సై స్వామి , హెడ్ కానిస్టేబుల్ హాసనొద్దీన్ , కానిస్టేబుల్ బషీరోద్దిన్ లను ఇన్స్పెక్టర్ సరిలాల్ అభినందించారు. నిందితుడి నుండి మూడు బైక్ లు రికవరీ చేశామని కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ తెలిపారు.



## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత





**సూర్య మెట్‌పల్లి**

సూర్య ఎఫెక్ట్

సూర్య కథనానికి స్పందన లభించింది.. ఈ నెల 24 వ తేదీన "సూర్య దిన పత్రిక" జిల్లా పేజీలో "ఆగని ఇసుక అక్రమ రవాణా" కథనం ప్రచురితం కావడంతో గురువారం పోలీసులు దాడులు నిర్వహించి ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు. మెట్‌పల్లి మండలం ఆత్మకూర్ గ్రామం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్ లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రైతులు పంటలు పండించడంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రైతులు పంటలు పండించడం లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కమాన్పూర్ ఎస్ఐ మామిడి చంద్రశేఖర్, మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్ కుమార్ లు సూచించారు. కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వ్యవసాయ శాఖ మరియు పోలీస్ శాఖ వారు సంయుక్తంగా (విత్తనాల చట్టం)పై విత్తన వ్యాపారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాబోయే వానకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నకిలీ విత్తనాలు అమ్మకం పై కట్టడి చేయుట, విత్తన లావాదేవీలు, క్రయ విక్రయాలు పై పాటించాల్సిన నియమ నిబంధనలు, సూచనలు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మామిడి చంద్రశేఖర్, మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ పంటల సాగులో అధిక దిగుబడి సాధించాలంటే నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, మందులను ఎంచుకోవడం ఎంతో కీలకమని, ఆయా భౌగోళిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సమీప వ్యవసాయ పరిశోధన స్థానాన్ని, కృషి విజ్ఞాన కేంద్రాన్ని లేదా వ్యవసాయాధికారులను సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకుని కొనుగోలు చేస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఆధీకృత విత్తన డీలర్ల వద్దనే విత్తనాలు, ఎరువులు, మందులు కొనుగోలు చేయడం ఉత్తమమని, ఇలా కొనడం ద్వారా పంట నష్టం జరిగినప్పుడు రైతులు వ్యవసాయ ఉన్నతాధికారులను సంప్రదించి నష్టపరిహారం పొందవచ్చని సూచించారు.వానకాలం (ఖరీఫ్) సాగుకు సమయం దగ్గర పడుతుండడంతో విత్తనాలను నాటేందుకు రైతులు ట్రాక్టర్లు, ఎద్దులతో పొలాల్లో దుక్కులు దున్నుతున్నారని, ఈ సారి వరి,పత్తి, కంది, రైతులు పంట పై ఎక్కువ దృష్టి సారిస్తున్నారన్నారు. ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలు తయారుచేసిన విత్తనాలు నోటిఫైడ్ పేరుతో మార్కెట్‌లోకి వస్తున్నాయని, ఈ విత్తనాల నాణ్యత, పంపిణీ ప్రమాణాలకు అనుగుణంగా లేకపోతే ఉత్పత్తిదారులు, పంపిణీదారుల పైన ఫిర్యాదు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. వానకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను కొనుగోలు చేసేటప్పుడు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్స్ పొందిన ఆధీకృత డీలర్ నుంచి విత్తనాలను కొనుగోలు చేయాలని, బిల్లులో విత్తన రకం నంబర్, గడువు, కొనుగోలు తేదీలు, డీలర్ సంతకం, రైతు సంతకం బిల్లులో ఉండే విధంగా చూసుకోవాలని, లూజుగా ఉన్న సంచులు, పగిలిన ప్యాకెట్లు, తెరిచిన డబ్బాలు, గడువు దాటిన విత్తనాలను కొనుగోలు చేయవద్దని, బిల్లులో విక్రయదారుని పేరు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అమ్మకపు నెంబర్ ఉండాలని, విత్తనాల ప్యాకెట్, డబ్బా, సంచులపై సీలు ఉందా లేదా నిర్ధారించుకోవాలని, విక్రయదారుడు ఇచ్చే కరపత్రాలలో పేర్కొన్న అంశాలను సరిచూసుకోవాలని, కొనుగోలు బిల్లును పంటకాలం పూర్తయ్యే వరకు జాగ్రత్తగా ఉంచుకోవాలని, విత్తనాలు సాగు చేసిన అనంతరం మొలకెత్తే దశలో, పూత దశలో లోపాలు కనిపిస్తే వ్యవసాయాధికారులను సంప్రదించాలని సూచించారు. నకిలీ విత్తనాలు, కల్తీ పురుగుమందులతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని, నకిలీ విత్తనాలను విక్రయించరాదని సూచించారు. అదే విధంగా కల్తీ పురుగు మందులను కూడా విక్రయించరాదని వారు సూచించారు. అదే విధంగా బ్లాక్ మార్కెట్లో గాని,అధిక ధరలకు విత్తనాలు విక్రయించినట్లు తెలిస్తే కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు. స్టాకు వివరాలను రైతులకు అందుబాటులో ఉండే విధంగా బోర్డుల పై ఉంచాలని తెలిపారు. వ్యవసాయ శాఖ నుంచి అనుమతి పొందిన దుకాణాల్లోనే రైతులు విత్తనా లు, ఎరువులు, మందులు కొనుగోలు చేయాలని, ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న సంస్థల నుంచి సర్టిఫైడ్ అయిన వాటినే ఎంచుకోవాల న్నారు. కొనుగోలు చేసిన వాటికి బిల్లు తప్పని సరిగా తీసుకోవాలని, బిల్లుపై రైతు చిరునామా, గడువు తేదీ, సంస్థ పేరు, లేబుల్, పరిమాణం, ధర, అమ్మిన వారి సంతకం వంటి వివరాలు తప్పనిసరిగా ఉండాలని, పంట చేతికి వచ్చే వరకు రైతులు బిల్లులు భద్రపర్చుకోవాలన్నారు. సంచులు, డబ్బాలపై ఉత్పత్తి, విక్రయదారుడి పేరు, చిరునామా లాట్ నెంబర్ పరీక్షించుకోవాలన్నారు. విత్తనాలు కొన్న వెంటనే మొలక శాతం పరీక్షించుకోవాలని, నమూనా వివరాల కోసం ,పంట కోతకు వచ్చే వరకు సంచులను దాచుకోవాలని అన్నారు. ఏవైనా సమస్యలుంటే వ్యవసాయాధికారులు, విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

## అవినీతి ఆరోపణ ఎదుర్కొన్న అధికారికి శానిటేషన్‌లో కీలక బాధ్యతలా

### -డీజిల్ వినియోగంలో భారీ అక్రమాలు

### -25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత

**సూర్య గోదావరిఖని**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న అధికారికి మళ్లీ శానిటేషన్ విభాగంలో కీలక బాధ్యతలు అప్పగించడంలో ఆంతర్యం ఏమిటని ఇక్కడి 25 వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత-రాజు ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె శుక్రవారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో సదరు అధికారిపై సంచలన ఆరోపణలు చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన వాహనాల డీజిల్ వినియోగంలో సదురు అధికారి చేతివాటం ప్రదర్శిస్తున్నారని, వందలాది లీటర్ల డీజిల్ తప్పుదారి పడుతుందంటూ ఆరోపించారు. గతంలో ఆ అధికారి పనిచేసిన చేసిన విభాగంలో అనేక ఆరోపణలు ఎదుర్కొని అధికారులచే మందలించబడిన అధికారిని కొన్ని రోజులపాటు లూప్ లైన్ లో ఉంచడం అందరికీ తెలిసిన విషయమే. కానీ సదరు అధికారికి మాత్రం అధికార పార్టీ పెద్దల అండదండలు, ఉన్నతాధికారి అండదండలు ఉండడంతో శానిటేషన్ విభాగంలో డీజిల్ కు సంబంధించిన వ్యవహారాలు చూసే బాధ్యతలు అప్పగించడం పట్ల ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అవినీతి అధికారికి ఇంకా అవినీతికి పాల్పడే అవకాశాన్ని కల్పించడంలో ఆంతర్యం ఏమిటని సుమలత ప్రశ్నించారు. ఎవరి స్వలాభం కోసం, ఎవరికి దోచిపెట్టేందుకు ఆ అధికారి పనిచేస్తున్నాడో త్వరలోనే బట్టబయలు చేస్తానని చెప్పారు. ఇదిలా ఉండగా ఇటీవల మున్సిపల్ వాహనాలు నడిపే డ్రైవర్లు తమకు రాసి ఇస్తున్న స్లిప్ లో పేర్కొన్న విధంగా కాకుండా తక్కువ లీటర్ల డీజిల్, పెట్రోల్ సంబంధిత పెట్రోల్ బంక్ వారు వారికి కేటాయించిన వాహనాల్లో పోస్తుండడంతో ఇదేమిటని డ్రైవర్లు సదరు అధికారిని ప్రశ్నించినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై వివరణ కోరేందుకు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను సంప్రదించగా అదేమీ లేదని ఆయన కొట్టి పారేయడం కొసమెరుపు.

## కార్పొరేట్ పాఠశాలలను రద్దు చేయాలి

### సామాజిక సేవకులు,న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ డిమాండ్

**సూర్య బోయినపల్లి**

తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి అని సామాజిక సేవకులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ డిమాండ్ చేశారు. చొప్పదండి నియోజకవర్గం లోని బోయిన్ మండలం బూరుగుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలను తక్షణమే రద్దుచేసి వాటి స్థానంలో ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు . తెలంగాణ రాష్ట్రంలో విచ్చలవిడిగా కార్పొరేట్ పాఠశాలలు ఫీజుల దోపిడీని నిర్వహిస్తున్నాయని తక్షణమే అధిక ఫీజులు వసూలు చేస్తే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజుల పేరుతో ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారని తక్షణమే వాటిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి రద్దు చేయాలని కోరారు. కార్పొరేట్ విద్యా సంస్థల వల్ల చాలామంది విద్యార్థులు తల్లిదండ్రులు ఇబ్బందుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ లను తుంగలో తొక్కుతూ ఇష్టారాజ్యంగా నోటుబుక్కులు అమ్ముతున్నారని వాటిపై స్థానిక విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని అని కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్ ,మహేష్ , బాబు, తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న హోం గార్డు రాజేందర్

### - పోగొట్టుకున్న భక్తురాలు పర్సు అప్పగింత

### - సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన భక్తురాలు

**సూర్యవేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారిని దర్శించుకు నేందుకు రాజన్నాలయానికి కరీంనగర్ నుండి విచ్చేసిన ఓ భక్తురాలు స్వామివా రి దర్శనంలో భాగంగా తన పర్సు పోగొట్టుకుంది. భక్తురాలు పోగొట్టుకు న్న పర్సు హోం గార్డు రాజేందర్ కు దొరకడంతో సదరు పర్సును ఎస్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ నరేందర్ అధ్వర్యంలోఎస్పీఎఫ్ ఏ ఎస్సై ఠాకూర్ కరణ్ సింగ్ కు అప్పగించగా మైక్ లో అనౌన్స్మెంట్ చేయగా సదరు పర్సు ఆనవాళ్ల ను భక్తురాలు తెలిపిన నేపథ్యంలో పర్సును భక్తురాలుకు అప్పగించారు. ఈ నేపథ్యంలో భక్తురాలు ఆలయ హోం గార్డుకు,ఎస్పీఎఫ్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

**- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి అందిస్తున్న సేవలు భేష్**
**- రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమీషనర్ : డాక్టర్ అజయ్ కుమార్**



**సూర్య, వేములవాడ టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ ఏరియా ఆసుపత్రిని శుక్రవారం రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమీషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రిలో రోగులకు అందుతున్న సేవలు,రికార్డుల నిర్వహణ,పరిశుభ్రత, తదితర అంశాలపై ఆయన ఆసుపత్రిలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులను వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న సేవలపై ఆయన వైద్యాధికారులను అభినందించారు.సుమారు లక్ష 40 వేల మంది ఓపి సేవలను ఏడాదిలో అందుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట సూపరిండెంట్లు డాక్టర్ రేగులపాటి మహేష్ రావు, మురళీధర్ రావు, వైద్యాధికారులు సంతోష్ చారి, తిరుపతి,నిషాత్ సల్మా సుభాషిని, తదితర వైద్య సిబ్బంది ఉన్నారు.

## ప్రశాంతంగా జరిగిన పాలిసెట్

**- పాలిసెట్-2024 జిల్లా కో-ఆర్డినేటర్ : డాక్టర్ బి. రాజగోపాల్**

**సూర్య, వేములవాడ టౌన్**



తెలంగాణా రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలలలో ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు ప్రవేశ పరీక్ష పాలిసెట్-2024 ను శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా లోని 7 పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా నిర్వహించబడిందని జిల్లా సమన్వయకర్త,అగ్రహారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రాజగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలిసెట్ కు మొత్తం 1651 మంది అభ్యర్థులకు గాను 1517 మంది హాజరయ్యారని (91.9%), బాలురలో 783 మందికిగాను 725 మంది హాజరయ్యారని (92.6%),బాలికలలో 868 మంది అభ్యర్దులకుగాను 792 మంది (91.2%) హాజరయ్యారనిపాలిసెట్-2024 జిల్లా కో- ఆర్డినేటర్ డాక్టర్ బి. రాజగోపాల్ వెల్లడించారు.ఎస్బీటెట్, హైదరాబాద్ ప్రత్యేక పరిశీలకులు డాక్టర్ యాదయ్య,రెవెన్యూ,పోలీస్, విద్యా శాఖల ప్రత్యేక తనిఖీ అధికారులు భూపేష్,ఎస్. భగవాన్ సింగ్ , సిహెచ్. వేంకటేశ్వర రావు,జిల్లా లోని అన్ని పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.

# విత్తన డీలర్లతో రైతు వేదికలో సమావేశం

**- విత్తన వివరాలు రైతు వారిగా రిజిస్టర్‌లో పొందు పర్చాలి**

**సూర్య, బోయినపల్లి**

వానాకాలం 2024 సమాయత్తం కొరకు వ్యవసాయ శాఖ అధికారులు రైతు వేదిక బోయింపల్లి డీలర్ల తో వ్యవసాయ అధికారి ప్రణిత సమావేశం ఏర్పాటు చేశారు.ఇట్టి సమావేశానికి వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్,ఎస్ ఐ పృథ్వీధర్ గౌడ్ హాజరై మాట్లాడుతూ ప్రతి విత్తన డీలర్ పాటించవలిసినవి . షాప్ కి లైసెన్స్ పేరు తో, ప్రొప్రైటర్ పేరు తో, లైసెన్స్ నెంబర్ బోర్డు ఉండాలి .షాప్ బయట ప్రైజ్ బోర్డు ( రేట్ల పట్టిక) ఏ విత్తనాలు ఉన్నాయి ఎంత రేట్ అనేది ఉండాలి .షాప్ లో పత్తి విత్తన రకం కి పీసీ ఉండాలి %ఠ% ఇన్వాయిస్ (పిసి మీద షాప్ పేరు ఉండాలి) ప్రతి విత్తన పాకెట్స్ రకం తో సహా స్టాక్ బుక్ లో ఉండాలి .ప్రతి రైతు కు బిల్ (రశీదు) ఇవ్వాలి %ఠ% రైతు కి ఇచ్చే బిల్ (రశీదు) లో రైతు కు ఉన్న భూమి కి తగ్గట్టు విత్తన బ్యాగ్ - పాకెట్స్ బిల్ (రశీదు) ఇవ్వాలి .ఏవో సంతకాలు స్టాక్ బుక్, బిల్ (రశీదు) బుక్ ల మీద సంతకాలు లేకుండా విత్తనాలు అమ్మకూడదు 6.మీ విత్తన లైసెన్స్ వివరాలు షాప్ లో కనపడే విధంగా షాప్ లో పెట్టాలి ప్రతి ఒక్కరి షాప్ కి జిల్లా టీం తో తప్పకుండ ప్రతి షాప్ చూడడం జరుగుతుంది. - పైన చెప్పిన ఏ ఒక్కటి లేకుండా మీ మీద %ఠ% మీ షాప్ మీద చర్యలు విత్తన చట్ట ప్రకారం ఉండును . నకిలీ విత్తనాలు ఒక్క ప్యాకెట్ ఉన్న కూడా -



పీడీ యాక్ట్- యాక్షన్ వారి మీద తీసుకుంటారు తో మండలం లోని విత్తన షాపు డీలర్లు అందరూ తప్పనిసరిగా ఈ కింద పేర్కొన్నటువంటి ప్రొఫార్మాలో ఈరోజు నుండి రిజిస్టర్ ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. రాష్ట్రస్థాయి వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు ఉండాలి తప్పనిసరిగా రైతులకు అమ్మినటువంటి విత్తన వివరాలను రైతు వారిగా ఈ రిజిస్టర్ లో పొందుపరచవలసి ఉంటుంది వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు తప్పనిసరిగా ఈ రిజిస్టర్లు తనిఖీ చేయడం జరుగుతుంది కావున తప్పనిసరిగా విత్తన డీలర్లు ఈ ప్రొఫార్మాలో రిజిస్టర్లని మెయింటైన్ చేయగలరు. తేదీ, రైతు పేరు , తండ్రి పేరు ,ఫోన్ నెంబరు ,గ్రామము ,మండలము ,పంట పేరు ,విత్తన రకం లాట్ నెంబర్ , కంపెనీ పేరు, అమ్మిన పరిమాణం (క్వాంటిటీ ) ,ఇన్వాయిస్ నెంబరు లేదా బిల్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీదేవి, అనుషా ,రవళి ,సాహితీ,డీలర్ల పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అరికట్టడం అందరి బాధ్యత

**-లైసెన్సు వ్యాపారుల వద్దనే విత్తనాల కొనుగోలు**
**- చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు**

**సూర్య, కోనరావుపేట**

నకిలీ విత్తనాలు అరికట్టడం అందరి బాధ్యతని,లైసెన్సు వ్యాపారుల వద్దనే విత్తనాల కొనుగోలు చేయాలని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు సూచించారు. కోనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో శుక్రవారం నిర్వహించిన ఫర్టిలైజర్, పెస్టిసైడ్ వ్యాపారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు నకిలీ విత్తనాలు అంటగట్టే ప్రయత్నం చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. నాణ్యమైన విత్తనాలు అందించకుండా నకిలీ విత్తనాలు అందిస్తే రైతులు పెట్టిన పెట్టుబడులు, శ్రమ వృధా అవుతుందనే విషయాన్ని దుకాణదారులు గ్రహించాలన్నారు. అన్నం పెట్టే రైతన్నను అన్ని విధాల ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పురుగు మందులు, విత్తనాల విషయంలో రైతులను మోసం చేసే ప్రయత్నం చేస్తే ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. దుకాణ యజమానులను లైసెన్స్ కలిగి ఉండి ప్రభుత్వం ఆదేశాలు పాటించాలని అన్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారిణి వెంకట్రామమ్మ మాట్లాడుతూ.. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పకుండా రషీదు తీసుకోవాలని కోరారు. లైసెన్స్ పొందిన దుకా



ణాల నుండే విత్తనాలను కొనుగోలు చేయాలని విత్తన రకం, విత్తన గడువు కాలం కలిగిన బిల్లును తీసుకొని బిల్లులను పంటకాలం పూర్తి అయ్యేవరకు జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. ప్రతి షాపులో విత్తనాల ధరలు, స్టాక్‌కు సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు, రైతులకు అందించే రసాయనిక ఎరువుల రికార్డులను తప్పకుండా నమోదు చేయాలని, అలాగే లైసెన్సులను రెన్యూవల్ చేసుకోవాలని అన్నారు. ఎరువుల వివరాలను ఈపాస్ మిషన్లో తప్పకుండా నమోదు చేయాలని సూచించారు. అనుమతి లేని విత్తనాలు విక్రయిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు డీఏపీ వాడాలని పిలుపునిచ్చారు. అనంతరం డీలర్ల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు ,వ్యవసాయ అధికారులు,డీలర్లు,రైతులు పాల్గొన్నారు.

## రాజన్న గోశాలను తనిఖీ చేసిన ఇంచార్జి ఈఓ రామకృష్ణ

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి కళ్యాణకట్ట గోశాలను శుక్రవారం ఆలయ ఇంచార్జి కార్యనిర్వహణాధికారి రామకృష్ణ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల్లో నిర్లక్ష్యం వహించరాదని ఉద్యోగులకు సూచించారు.వారి వెంట ఏఈఓ లు బ్రహ్మన్నగారి శ్రీనివాస్,ప్రతాప నవీన్ కుమార్,గోశాల పర్యవేక్షకులు గుండు నరసింహమూర్తి, సీసీ ఎడ్ల శివ సాయి ఉన్నారు.

## ట్రస్ట్ అధ్వర్యంలో పేదలకు చీరెలు పంపిణీ

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో శుక్రవారం మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో , ట్రస్టు సభ్యులు మొకిరాల మహేశ్వరి ఆంజనేయులు దంపతులు అందించిన 20 చీరెలను శుక్రవారం రాజన్న ఆలయం వద్ద యాచక నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, చల్లా సత్తయ్య,మీడియా మిత్రులు దూలం రఘు,సరిపల్లి లత-మల్లేశం దంపతులు, విశ్వనాథుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ వాసి వొడ్యాల హరీష్ కు దక్కిన అరుదైన గౌరవం

**- అన్ సంగ్ హీరోస్ కేటగిరీలో ఉత్తమ చెఫ్‌గా గుర్తింపు**

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణానికి చెందిన వొడ్యాల హరీష్ హైదరాబాద్ లోని "నోవాటెల్" ఐదు నక్షత్రాల హొటల్ లో చీఫ్ చెఫ్ గా గత 12 ఏళ్లుగా పని చేస్తున్నాడు. హైదరాబాద్ లో గురువారం జరిగిన తెలంగాణ రాష్ట్ర చెఫ్స్ అసోసియేషన్ 5 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అన్ సంగ్ హీరోస్ కేటగిరీలో వొడ్యాల హరీష్ చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఉత్తమ చెఫ్ గా సర్టిఫికేట్, మెమోంటో ను ఇచ్చి సన్మానించారు.ఈ నేపథ్యంలో పట్టణ పలువురు ప్రజలు వొడ్యాల హరీష్ కు శుభాకాంక్షలు తెలియజేసి, అభినందించారు.

## బాధితునికి మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సాయం అందజేత

**- మన చారిటబుల్ ట్రస్ట్**

**సూర్య,వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ అర్బన్ మండలంలోని మారుపాక గ్రామానికి చెందిన అవధూత గంగయ్య ప్రమాదవశాత్తు అగ్రహారం గ్రామ సమీపంలో ఆక్సిడెంట్ జరిగింది. యాక్సిడెంట్ లో కాలు,చేయి విరిగింది.లివర్ లో క్రాక్ రావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి అతని కుటుంబానిది చేతిలో చిల్లి గవ్వ లేని పరిస్థితి నేపథ్యం కలిగిన కుటుంబం బాధితుని మెరుగైన వైద్యం కోసం దాతల నుండి ఆర్థికసాయం ఎదురుచూస్తున్న విషయం మన చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి తీసుకరాగానే వారికి మన చారిటబుల్ ట్రస్ట్ నుండి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు

## - జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**సూర్య జగిత్యాల**

రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ నేర విచారణ మరింత సమర్థవంతంగా చేయడంతో పాటు చాలా రోజుల నుండి పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వాటిని త్వరిత గతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకో వాలని వాటిని సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా పని చేయాలని, నకిలీ విత్తనా లను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా ఏర్పాట చేయాలని సూచించారు. ఇప్పటివరకు నమోదైన కేసులలో నాన్ గ్రేవ్ కేసులు, గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవలసిన చర్యలు గురించి అధికారులకు వివరించారు. గుర్తుతెలియని మృతదేహాలు దొరికినప్పుడు కేసు నమోదు చేయగానే వెంటనే ఫోటోలు సీసీటీఎన్ఎస్ లో అప్లోడ్ చేయాలని సూచించారు దీని ద్వారా ఎక్కడైనా మిస్సింగ్ పర్సన్ ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా గుర్తించి మిస్సింగ్ కేసులను ఛేదించవచ్చని సూచించారు. దోపిడీ, దొంగ తనాలు ఇతర రకాల నేరాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడంతో పాటు పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. దొంగ తనాల నివారణకు రాత్రిపూట పెట్రోలింగ్ వ్యవస్థను, నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి అని తెలిపారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నేర నియంత్రణ చర్యలలో కీలక పాత్ర పోషించే సి సి కెమెరాల ఏర్పాటు లో ప్రజలకు సీసీ కెమెరాల ఉపయోగాలపై అవగాహన కలిగిస్తూ ప్రజలను, వ్యాపారులను భగస్వామ్యులను చేయాలని, జిల్లాలో ఎక్కడెక్కడ సి సి కెమెరాలు ఎన్ని ఉన్నాయి, ఎన్ని కెమెరాలు పని చేయు స్థితిలో ఉన్నాయి. ఇంకా ఎన్ని ప్రదేశాల్లో అవసరం ఉన్నాయో పూర్తి వివరాలు సేకరించాలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని,బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాల పై నిఘా ఉంచాలని వారి పై కేస్ లు నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో గంజాయి,మత్తు పదార్థాలు పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు జిల్లా పోలీస్ యంత్రంగం ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేసుకొని మండలాల్లో, గ్రామాల్లో నిత్యం తనిఖీలు నిర్వహించాలని అన్నారు. వివిధ జిల్లాల నుండి జిల్లాకు వచ్చే గంజాయి మూలలను,కీలక వ్యక్తులను గుర్తించి వారి పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేర స్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు.లోక్ అదాలత్ దృష్ట్యా పోలీస్ అధికారులు రాజీ పడ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయాలకు పాల్పడే విక్రయదారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులను నమోదు చేస్తాము అని తెలిపారు. సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ షాప్ యజమానులు నిబంధనలకు లోబడి వ్యాపారాలు చేసుకోవాలని, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు రైతులకు అందించాలని సూచించారు. మార్కెట్లో బిటి3 పత్తి విత్తనాలకు ఎలాంటి పర్మిషన్ లేదు అనుమతి లేని విత్తన విక్రయాల దారులవద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని సూచించారు. విత్తన డీలర్లుల వద్ద నే విత్తనాలు కొనుగోలు చేయలని, తప్పనిసరిగా బిల్ అడిగి తీసుకోవాలని తెలిపారు, గ్రామాల్లోకి వచ్చి విత్తనాలు.అమే వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని తెలిపారు, ఎవరైనా గ్రామాల్లో కి వచ్చి విత్తనాలు అమ్ముచుంటే ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేదని వాటిని కొన వద్దని సూచించారు. గ్రామాల్లోకి వచ్చి ఎవరైనా విత్తనాలు అమ్మితే కొనుగోలు చేయ వద్దని వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లకు/ వ్యవసాయ అధికారుల కు తెలపాలని లేదా డయల్ 100 కాల్ చేసి తెలిపినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ నకిలీ విత్తనాల నివారణ కోసం స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ టీం జిల్లాలో వ్యవసాయ అధికారులను సహాయంతో అన్ని ఎరువుల దుకాణంలో తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీలు రవీంధ్ర కుమార్ , రఘు చందర్, ‒వు,రంగా రెడ్డి, వ్యవసాయ అధికారులు , ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ , రఫీక్ ఖాన్, సి.ఐ లు, ఎస్ఐ లు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.



# మీ సేవ అర్జీలు గడువులోగా పరిష్కరించాలి

## - తహసీల్దార్లతో కలెక్టర్ అనురాగ్ జయంతి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

మీ సేవ అర్జీలు గడువులోగా పరిష్కరించాలని తహసీల్దార్లను కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. ధరణి, మీ సేవ, పెండింగ్ కోర్టు కేసులు, ధాన్యం కొనుగోళ్ల పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి జిల్లాలోని తహసీల్దార్లతో శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడారు. ధరణిలో వచ్చిన దరఖాస్తులను తహసీల్దార్లు పరిశీలించి తమ పరిధిలోని వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. తహసీల్దార్ల పరిధిలో లేని వాటిని ఆర్డీఓలు, కలెక్టర్ కు ఫార్వర్డ్ చేయాలని సూచించారు. ఆర్డీఓలు, తహసీల్దార్లు తమ పరిధిలోని కోర్టు కేసులను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా మండలాల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్లు పరిశీలించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సూచించారు. లారీల కొరత, ఇతర ఇబ్బందులు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. రైస్ మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్ త్వరితగతిన చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలని వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# యువత చదువుతో పాటుగా అన్ని రంగాల్లో రాణించాలి

## - క్రీడల వల్ల ఆత్మవిశ్వాసం, స్వీయ క్రమశిక్షణ ఏర్పడుతుంది

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నూకలమర్రి హై స్కూల్ లో ఏర్పాటు చేసిన దోస్తీ మీట్ - 2024 కబడ్డీ,వాలీబాల్ క్రీడా పోటీలకు ముఖ్య అతిధిగా హాజరై క్రీడలను శుక్రవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నేటి యువత చేతిలో ఉంటుందని,చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని, అదే ఉద్దేశ్యంతో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా జిల్లాలో యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు, మాధకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించడానికి జిల్లా పోలీస్ శాఖ అధ్వర్యంలో దోస్తీ మీట్ - 2024 లో భాగంగా క్రీడా పోటీలు నిర్వహించచడం జరుగుతుందని ,ఈ క్రీడల్లో మండల స్థాయిలో గెలుపొందిన జట్లు జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటాయి అన్నారు. యువత చదువుతో పాటుగా అన్ని రంగాల్లో రాణించాలని, క్రీడల్లో ప్రతి ఒక్కరు గెలుపు- ఓటములను సమానంగా స్వీకరించాలని,అదే స్ఫూర్తి ని నిజ జీవితంలో అలవర్చుకుంటూ ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు. క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరకంగా,ఆరోగ్యం గా దృడంగా ఉండడంతో పాటు మానసికంగా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారని అన్నారు.నిజ జీవితంలో సమిష్టి కృషి తోనే విజయాలను సులువుగా చేరుకోగలమనే దానికి ఉదాహరణ క్రీడలని అన్నారు. క్రీడ ఓటమి చెందిన వారు తమ లోపాలను సవరించుకొని ముందుకు వెళ్లడం అలవర్చుకోవాలని అన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్ర చారి,రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై మారుతి,సిబ్బంది రాజశేఖర్,తిరుపతి,సతీష్, వ్యాయామ ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు,క్రీడాకారులు ఉన్నారు.



# అప్పు ఇచ్చి మోసం చేసిన కేసులో వ్యక్తి అరెస్ట్

## -సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి



**సూర్య రాజన్న సిరిసిల్ల**

అవసరానికి డబ్బులు ఇచ్చి ఇంటిని రిజిస్ట్రేషన్ చేసుకొని, అదే ఇంటిని బ్యాంకులో పెట్టి 20 లక్షల రూపాయల రుణం తీసుకొవడంతో పాటు ఇచ్చిన డబ్బులు కట్టిన తర్వాత కూడా ఇంటిని తిరిగి రిజిస్ట్రేషన్ చేయకుండా మోసం చేసిన కేసులో రాగుల రాములు అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.సిరిసిల్ల పట్టణ పరిధిలోని సంజీవయ్య నగర్ కి చెందిన రాకం పెద్ద బాబు అనే వ్యక్తి తన అవసరం నిమిత్తం సిరిసిల్ల పట్టణానికి చెందిన రాగుల రాములు వద్ద తన ఇంటిని రిజిస్ట్రేషన్ చేయించి మూడు లక్షల అప్పు తీసుకున్నాడని డిఎస్పి తెలిపారు. అప్పు ఇచ్చిన రాగుల రాములు బాధితుడి ఇంటిని బ్యాంకులో తాకట్టు పెట్టి 20 లక్షలు రుణం తీసుకున్నాడని, ఈ విషయం తెలిసిన బాధితుడు అప్పు చెల్లించి ఇంటిని తన పేరు మీద తిరిగి రిజిస్ట్రేషన్ చేయమని కోరగా రాగుల రాములు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చాడని డిఎస్పీ వివరించారు. బాధితుడు ఫిర్యాదు మేరకు రాగుల రాములపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు ఆయన వెల్లడించారు.

# గుండెపోటుతో 104 డ్రైవర్ మృతి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలో గుండెపోటుతో 104 డ్రైవర్ మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. డ్రైవర్ రాజకుమార్ డ్యూటీలో అస్వస్థతకు గురి కాగా గమనించిన సిబ్బంది హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. గత కొన్ని రోజులుగా రాజ్ కుమార్ డి ఎం అండ్ హెచ్ వో ఆఫీస్ లో సెక్యూరిటీ విధులు నిర్వహిస్తున్నాడు. గత ఆరు నెలలుగా జీతాలు రాకపోవడంతో మనస్థాపానికి గురైనట్లు తోటి సిబ్బంది తెలిపారు.డి ఎం అండ్ హెచ్ వో పుప్పాల శ్రీధర్ అదనపు డ్యూటీ చేయుమని ఒత్తిడి చేయడం తో రెండు రోజులుగా డ్యూటీ చేస్తున్నట్టు తోటి సిబ్బంది చర్చించుకుంటున్నారు. రాజకుమార్ మృతి కి డి ఎం అండ్ హెచ్ వో నే కారణం అని బంధువులు, తోటి సిబ్బంది ఆరోపించారు.

**గమనిక**

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**ప్రకటన**

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, మోతె చందు, తండ్రి సమ్మయ్య, గ్రామము కొత్తపల్లి అను నేను నా పేరును మోతె చంద్రశేఖర్గా తేది 24-05-2024 రోజున మార్చు కొనుచున్నాను. ఇక మీదట జరుగు సమాచారంను ఈ పేరు మోతె చంద్రశేఖర్గా కొనసాగించాల్సిందిగా కోరడమైనది.

ఇట్లు,

**మోతె చంద్రశేఖర్,**

సెల్: 9676088159